అడవుల సంరక్షణ అందరి బాధ్యత

• మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడలో రెసిడెన్షియల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ, జూలై 2 : అడవులను సంరక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎ మ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పిల్లిగుండు లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రెసిడెన్షియల్ భవనాన్ని ఎమ్మెల్యేతోపాటు జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభించారు. అనంతరం అడవిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఎఫ్‌వో సత్యనారాయణ, ఎంపీపీ బాలరాజు, ఎంపీటీసీ మణెమ్మ, మహేందర్ పాల్గొన్నారు.

పాలమూరులో..

పాలమూరు, జూలై 2 : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలం మన్యంకొండ అలివేలు మంగతాయారు అమ్మవారి ఆలయ ఆవరణలో వన మహోత్సవం నిర్వహించారు.

అన్నివర్గాల అభ్యున్నతి కృషి..

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 2 : ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

• అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్, జూలై 2 : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మాయంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో సిబ్బంది వివరాలు, రోగులకు సరిపడా మందులు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎన్ఎం, ఆశ కార్యకర్తతో సమావేశమయ్యారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పాఠర్చేడ్‌లో అమ్మఆదర్శ పాఠశాలను సందర్శించి పనులను పర్యవేక్షించారు.

రైతు భరోసాపై 'మహాజన సభ'

హన్వాడ, జూలై 2 : మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఆవరణలో సంఘ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణయ్య అధ్యక్షతన మంగళవారం రైతుభరోసాపై మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పదెకరాల వరకు రైతుభరోసా అందించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్, ఎంపీటీసీ చెన్నయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, డైరెక్టర్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: AT JADCHERLA
O.S.NO. 75 of 2024
Between:-
Smt. Zahida Begum and others
...Petitioners/Plaintiffs
And
Mohammed Tajuddin and others
...Respondents/defendants
NOTICE THROUGH PAPER PUBLICATION
To,
whomsoever it is all concerned
... Respondent/Defendantno.4
Whereas the above mentioned petitioners / Plaintiffs have filed the above Suit for declaration that the plaintiffs are the Class-II only legal heirs and successor of deceased Smt. Sayeeda Anwari Begum who died without legal heirs, against the defendants, plaintiffs have added as Defendant No. 4, All Concerned in the main suit, whoever have the objection can appear before the Hon'ble court and can submit their contention, therefore you are hereby directed to appear before the Hon'ble court on 12-07-2024 at 10.30 AM before the Hon'ble court of Prl. Juniuor civil Judge at Jadcherla, personally to answer the claims of the petitioners in respect of the subject suit schedule property, otherwise the matter will be decided in your absence in accordance with law.
// BY ORDER OF COURT//
MD. SHUJATH ALI, Advocate
H.No.5-226/C, Bhavani Nagar X Road, Jadcherla, Mahabubnagar, Cell: 9703233541.

అథ్లెటిక్స్ కిడ్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికలు

జట్టు ఎంపికలు నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, జూలై 2 : ఈ నెల 7వతేదీన జరగనున్న అథ్లెటిక్స్ కిడ్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికలు మంగళవారం పేట క్రీడా మైదానంలో నిర్వహించారు. కార్యక్రమానికి స్కూల్ గేమ్స్ సెక్రటరీ నరసింహులు, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ హాజరయ్యారు. అండర్-8, అండర్-10, అండర్-12 బాలబాలికల జట్లను ఎంపిక చేసిన ట్లు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ జగదీశ్, ఫుట్‌బాల్ కోచ్‌శ్రీలత, పీఈటీలు రాజు, తులసీదాస్ పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

మిడ్జిల్, జూలై 2 : ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఎస్సై జయప్రసాద్ కథనం ప్రకారం.. మిడ్జిల్‌కు చెందిన అలివేల(35) తనఇంట్లో ఎవరూలేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. మృతదే హాన్ని జడ్చర్ల దవాఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
IA No.710/2022
IN
O.S.No.84 of 2019
Between
Bank of Baroda, Mahabubnagar Branch, Rep. by its Branch Manager ... Plaintiff
And
M/s Lax Info Solutions, rep. by its Proprietor, Sri E. Ramesh Babu ... Defendant
To
M/s Lax Info Solutions, rep. by its proprietor Sri E. Ramesh Babu, S/o E.Srinivasulu, aged major, business, address H.No. 1-3-160/16/5, Rajendranagar, Mahabub nagar Town and District, R/o H.No.8-5-278, Venkateshwara colony, Mahabubnagar.
NOTICE (Defendant)
Take notice of the fact that the plaintiff filed the above suit for recovery of amount against you, in the above case the Hon'ble court directed you the above named defendant to give your appearance before the Hon'ble court on 19-07-2024 at 10-30AM, Hence you the above named defendant is hereby directed to appear before the court without fail on the said date, otherwise the matter will be decided as exparte against you.
// By order of the Court //
SWADESH, B.A. L.L.B., Advocate
H.No.2-50, Christianpally, Mahabubnagar
Cell No. 9030520436

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర్చునది ఏమనగా! నా క్లయింటు **శ్రీ వసికర్ల కొదండరాములు నాయుడు,** తండ్రి. నర్సయ్య, నివాసం: తలకొండపల్లి గ్రామం, రావిచేడు మండలం, మహబూబ్‌నగర్ జిల్లా గారి కోరిక మేరకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు **తేది. 20-10-1990** సం।।రంన గౌరవనీయులైన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం, మహబూబ్‌నగర్ జిల్లాగారు పట్టా జారీచేసిన ఈ క్రింది దాఖలు షెడ్యూలు ఆస్తి అమ్ముటకు నిర్ణయించుకొని ఈ క్రింది దాఖలు షెడ్యూలు ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సిద్ధంగా ఉన్నారు.

కావున ఈ క్రింద పేర్కొన్న దాఖలు షెడ్యూలు ఆస్తిపై ఎవరికైన అభ్యంతరాలుగాని, ఆక్షేపణలు గాని లేదా ఏ ఇతర క్లయిమ్‌లు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింద చూపబడిన అడ్రసుకు తగిన దస్తావేజుల యుక్తముగా సంప్రదించగలరు. లేని యెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని, క్లయిమ్‌లుగాని లేవని తలచి ఈ క్రింది దాఖలు షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని పరిగణలోనికి తీసుకొనబడవని గమనించగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

దాఖలు షెడ్యూల్ ఆస్తి

మహబూబ్‌నగర్ జిల్లా, రావిచేడు మండలం, తలకొండపల్లి గ్రామంలో గల సర్వే నెం. 96లో గల వ్యవసాయ భూమి, విస్తీర్ణం. 41 ఎకరాలు గల ఆస్తి. దాని యొక్క హద్దుల వివరములు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** జముల మోహన్‌రెడ్డి గారి వ్యవసాయ భూమి, **ఉత్తరం:** రంగారెడ్డి జిల్లా, **దక్షిణం:** జీలా కిష్టయ్యగారి వ్యవసాయ భూమి ఇట్లు

సం/- చిందం సుధీర్‌కుమార్, అడ్వకేట్, ఇ.నెం. 1-7-564, జూలైవాడ, హన్మకొండ సిటీ & జిల్లా. సెల్: 8686219578.
తేది: 02-07-2024
హన్మకొండ

డయేరియా నివారణకు చర్యలు

• మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేసిన కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, జూలై 2 : ఐదేండ్ల పిల్లల్లో డయేరియా నివారణకు 'స్టాప్ డయేరియా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం పట్టణంలోని రామయ్యబౌళి అర్బన్ హెల్త్‌సెంటర్‌లో స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ సిరప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఐదేండ్ల పిల్లలు డయేరియాకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జూలై ఒకటవ తేదీ నుంచి ఆగస్టు 31వరకు డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణ, జిల్లా టీకాల అధికారి శంకర్, అడిషనల్ డీఎంహెవో శ్రీధర్‌రెడ్డి, పీవోడీటీ అధికారి శశికాంత్, జిల్లా మలేరియా అధికారి భాస్కర్, జిల్లా కుష్టు నివారణ అధికారి జరీనా, అర్బన్ హెల్త్ సెంటర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్ పనులు త్వరగా పూర్తి చేయాలి..

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 2 : జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం శిల్పారామం, ట్యాంక్‌బండ్‌ను అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. ఆమెవెంట ఇతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రఅధ్యక్ష పదవులు బీసీలకు కేటాయించాలి

మాట్లాడుతున్న బీసీ సమాజ్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 2 : రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అధ్యక్ష పదవులను బీసీల కేటాయించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రధాన పార్టీలు వెనుకడుగు వేస్తున్నాయన్నారు. బీసీలకు ప్రాధాన్యం ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, నాయకుడు ఆశన్న పాల్గొన్నారు.

క్రీడాపాఠశాలకు విద్యార్థుల ఎంపిక

మక్తల్, జూలై 2 : మక్తల్ నియోజకవర్గం నుంచి 15మంది విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాలం తెలిపారు. మంగళవారం మక్తల్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడా పాఠశాలలో నాలుగో తరగతి లో ప్రవేశం కోసం జూన్ 29న నారాయణపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలో మక్తల్ నియోజకవర్గం నుంచి 18మంది విద్యార్థులు పాల్గొని 9 క్రీడాంశాల్లో నైపుణ్యతను ప్రదర్శించారన్నారు. ఈ నెల 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లోని హకీంపేట క్రీడాపాఠశాలలో జరిగే రాష్ట్ర క్రీడా పాఠశాల ఎంపికకు 15మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.

ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

నారాయణపేట రూరల్, జూలై 2 : బదిలీ అ యిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అ ధ్యక్ష, కార్యదర్శులు శేర్‌కృష్ణారెడ్డి, నరసింహులు అ న్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బదిలీల్లో కొందరిని రిలీవ్ చేసి మరికొందరిని రిలీవ్ చేయకపోవడం వల్ల బదిలీ తేదీల్లో తేడా వస్తున్నదన్నారు.

రైతుభరోసా ఇవ్వడంతో విఫలం

మరికల్, జూలై 2 : నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం రైతుభరోసా ఇవ్వకపోవడం చేతగానితనానికి నిదర్శనమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో సీజన్ ప్రారంభంలోనే రైతుబంధు ఇచ్చేవారని, దీనివల్ల రైతులు సంబురంగా సాగు చేసేవారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

కమిటీ ఎదుట హాజరుకావాలి

పాలమూరు, జూలై 2 : పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ 2,4,6 సెమిస్టర్ రెగ్యులర్, బ్యాగ్‌లాగ్ 5వ సెమిస్టర్ బ్యాగ్‌లాగ్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన విద్యార్థులు ఈ నెల 3వ తేదీన ఉదయం 11గంటలకు హాజరు కావాలని పీయూ పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. ఇతర వివరాలకు పాలమూరు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

మూడు పీజీ కోర్సులు ప్రారంభం

పాలమూరు, జూలై 2 : రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ రాష్ట్రంలోనే 3వేల మంది విద్యార్థులతో రెండో అతిపెద్ద ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలగా ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల పేరొందింది. కళాశాలలో పీజీలో మూడు నూతన కోర్సులను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ ఎంఎస్సీ రసాయనశాస్త్రం, ఎంఎస్సీ గణితశాస్త్రం, ఎంఏ తెలుగు సబ్జెక్టుల్లో ప్రతి సబ్జెక్టుకు 60సీట్ల చొప్పున కోర్సులను ప్రారంభించామన్నారు. అదేవిధంగా జంతుశాస్త్రం పీజీ కోర్సు కూడా వీటితోపాటుగా కొనసాగుతుందని తెలిపారు. కామన్‌పోస్టు గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్ష(సీపీజెట్) పరీక్షలో పొందిన ర్యాంక్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని తెలిపారు.

సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ రవాణా ప్రదర్శన

పాలమూరు, జూలై 2 : పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎంబీఏ చివరి సంవత్సర విద్యార్థులు మంగళవారం సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ రవాణా నమూనాలను ప్రదర్శించారు. విభాగాధిపతి నాగసుధ, సీనియర్ అధ్యాపకుడు అర్జున్‌కుమార్ పర్యవేక్షించారు. రవాణా మార్గాల్లో భాగంగా రైల్వేలు, రోడ్‌వే, నీటిమార్గాలు, వాయి మార్గాలు, పైప్‌లైన్ ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య ప్రత్యేకంగా అభినందించారు.

భక్తిశ్రద్ధలతో వాహన సేవ

పాలమూరు, జూలై 2 : జిల్లా కేంద్రంలోని కాటన్‌మిల్ వేంకటేశ్వర స్వామి ఆలయ 32వ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి భక్తిశ్రద్ధలతో హనుమ వాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అర్చకులు శ్రీకాంతశర్మ, రాఘవేంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి

దేవరకద్ర తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవరకద్ర, జూలై 2 : గ్రూప్ 2, గ్రూప్3 నోటిఫికేషన్లో అదనంగా పోస్టులసంఖ్య పెంచాలని బీజేపీ మోర్చ మండలశాఖ అధ్యక్షుడు కోట్ల విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు మోసం చేసిందన్నారు. అనంతరం తాసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మూసాపేట(అడ్డాకుల), జూలై 2 : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం బీజేపీఎం ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. బీజేపీఎం మండలాధ్యక్షుడు చెన్నకేశవ ఆధ్వర్యంలలో అడ్డాకుల తాసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌రెడ్డి బీజేపీ మండలాధ్యక్షుడు బుచ్చన్న పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

నారాయణపేట రూరల్, జూలై 2 : నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ కార్యకర్తలు మంగళవారం పేట తాసీల్దార్ రాజాప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి వెంటనే ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ యువమోర్చ ఉపాధ్యక్షుడు మోహన్ పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ వేయాలి

మహ్మదాబాద్, జూలై 2 : 25వేలతో మెగా డీఎస్సీ వేయాలంటూ బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగులు తాసీల్దార్ తిరుపతయ్యకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అంతకుముందు రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్

జడ్చర్ల టౌన్, జూన్ 2 : కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని బీజేపీఎం నాయకులు ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీఎం నాయకులు ధర్నా చేశారు. కార్యక్రమంలో బీజేపీఎం మండలాధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

నవాబ్‌పేట, జూలై 2 : ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీజేపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తాసీల్దార్ నాస్యనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీఎం నాయకులు శివకుమార్, శివ, ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

• డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

మాగనూర్, జూలై 2 : విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని జిల్లా వైద్యాధికారి సౌభాగ్యలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలంలోని ఆయా సబ్ సెంటర్ల ఏఎస్ఎంలతో మాగనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాన్పుల సంఖ్య తగ్గిపోయిందని, దవాఖానకు వచ్చిన కేసులను బయటకు పంపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా ఒకే దవాఖాన ఉండగా, డెలివరీ కేసులు ఎలా తగ్గుతున్నాయని ప్రశ్నించారు. సిబ్బంది సమయపాలన పాటించడం లేదని తన దృష్టికి వచ్చిందని, విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో పోల్కమ్మవ్వ బోనాలు

నారాయణపేటలో బోనాల ఉత్సవంలో పాల్గొన్న కురుమ కులస్తులు

నారాయణ పేట, జూలై 2 : నారాయణపేట జిల్లా కేంద్రంలో పోల్కమ్మవ్వ బోనాల వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కురుమ కులస్తులు అంబలి తయారు చేసుకొని కుటుంబ సమేతంగా డప్పు వాయిద్యాలతో బోనంతో ఊరేగింపుగా పరిమళపురంలోని పోల్కమ్మ ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. అంబలిని సమర్పించి తిరిగి కొద్దిగా అంబలిని తమ వెంట ఇళ్లకు తీసుకెళ్లారు. ఆ అంబలిని గొర్రెలు, మేకలపై చల్లారు. ఇలా చేస్తే అమ్మవారి దీవెనలు వాటిపై ఉండి ఎలాంటి అనారోగ్యం బారిన పడకుండా ఉంటాయని నమ్మకం.

ధన్వాడలో..

ధన్వాడ, జూలై 2 : మండలంలోని ఎంనోనిపల్లి, పాతపల్లి గ్రామాల్లో మంగళవారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.

పేటలో బోనాల ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

కార్మికుల వేతనాలు పెంచాలి

జడ్చర్ల టౌన్, జూలై 2 : ప్రభుత్వ దవాఖానల్లో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మెడికల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేశ్ తెలిపారు. మంగళవారం ఏరియా దవాఖానలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో దేవానంద్, కార్మికులు విజయలక్ష్మి, సుక్కమ్మ, యాదమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

నేడు పీయూలో ఉచిత వైద్య శిబిరం

పాలమూరు, జూలై 2 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో ఎస్వీఎస్ దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం, బ్లడ్ డొ నేషన్ క్యాంప్ నిర్వహించనున్నట్లు పీజీ ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ తెలిపారు.

నిలిచిన భూరిజిస్ట్రేషన్లు

జడ్చర్ల టౌన్, జూలై 2 : తాసీల్దార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అధికారులు, సిబ్బంది అందుబాటులో లేకపోవటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన ఘటన మంగళవారం వెలుగుచూసింది. భూముల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు మంగళవారం మధ్యాహ్నం కార్యాలయానికి రాగా, కార్యాలయంలో భూరిజిస్ట్రేషన్లకు అధికారులెవరూ అందుబాటులో లేకుండాపోయారు. సాయంత్రం వరకు అధికారులెవరూ కార్యాలయానికి రాకపోవటంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వారందరూ వెనుదిరిగాల్సి వచ్చింది. ఈ విషయంపై తాసీల్దార్‌ను వివరణకోరగా ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

బాలానగర్ తైబజారు వేలం

బాలానగర్, జూలై 2 : తైబజారు వేలం పాటను మంగళవారం పంచాయతీ భవనంలో నిర్వహించారు. బాలానగర్‌కు చెందిన జోగని శేఖర్ రూ. 5,47,500కు వేలం పాటలో తైబజారును కైవసం చేసుకున్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి

హన్వాడ, జూలై 2 : గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని ఆ సంఘం మండలాధ్యక్షుడు బాలకిష్టయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని 35 గ్రామ పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8నెలల నుంచి వేతనాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు తిమ్మన్న, చెన్నయ్య పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

భూత్పూర్,జూలై 2 : గ్రామాల్లో పనిచేసే ఆశ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి అబ్దుల్‌రబ్బు కోరారు. మంగళవారం ఆశా డే సందర్భంగా పీహెచ్‌సీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు గ్రామాల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు సేవల్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అయ్యూబ్‌ఖాన్, సూపర్‌వైజర్లు యాదమ్మ పాల్గొన్నారు.

మిడ్జిల్ మండల అభివృద్ధికి కృషి

మిడ్జిల్, జూలై 2 : ప్రభుత్వ సహకారంతో ఐదేండ్లు మండల అభివృద్ధికి కృషి చేశామని ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శిరీఖ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మూడు నెలల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఎంపీటీసీ, జెడ్పీటీలకు చివరి సర్వసభ్య సమావేశం కావడంతో వారిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో తాసీల్దార్ రాజునాయక్, ఎంపీడీవో గీతాంజలి, వైస్ ఎంపీపీ తిరుపతమ్మ, ఎంపీవో అనురాధ, ఎంపీటీసీలు గౌస్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు వేతనం పెంచాలి

మక్తల్, జ